కథానిక

విషాదాంతం

'సుధ'

వీళ్ళకు జ్ఞాపకం ఉండే వుంటుంది - సంవత్సరం (పైగా) క్రితపు ప్రణయాలగాథ ఒకవేళ సరిగా జ్ఞాపకం లేకపోయినా పేర్లు చెప్తేనంటే మీరిట్టే గ్రహించేయగలరు

మొదటివాడు మా 'రామం' ఇతనే కథలో నాయకుడనుకుంటారు

రెండు ఆదర్శ ఈవిణ్ణే నాయికగా తీసుకుంటారు

పోతే, మన అజ్ఞాన్, అతని చుట్టూ—దీపంచుట్టూ తిరిగే మిడతలా—తిరిగే మణి 'అజ్ఞాన్' 'విలన్' అని అందరూ అనుకుంటున్నారని అనుకుంటూంటే నేనూ విన్నా పరే, 'మణి' జీవితాదర్శం మనీయే

ఇంతవరకూ వచ్చేక బంతిలో ఒలపక్షం ఎందుకూ ? వీళ్ళ ఆకర్షణలూ, ఆదర్శాలూ చెప్పేశానంటే ఇదివరకు ఎరగని వాళ్ళకుకూడ తెలిసి పోతుంది

'రామం' 'ఆదర్శలు' చాల కాలంగా స్నేహంగా మెలుగుతూన్నారు. ఆదర్శ, రామం ఇంటికి రానిరోజుండదు, వీళ్ళ స్నేహితం నాటి నుంచీ ఎప్పుడైనా ఒక రోజు రాలేదంటే, ఆ వేళ రామం వాళ్ళింటికి వెళ్ళేదన్నమాట

రామం నుంచే తను ఆదర్శతో పరిచయం సంపాదించిన అజ్ఞాన్—అజ్ఞాన్, రామం, కలసి చదువుకున్నారులెండి (అజ్ఞాన్ ధనవంతుడు గనకని జానికి రామంకి సహాతాంకూడా చేశాడు)—ఆ పరిచయం *advantage* గా తీసుకుని, ఆదర్శతో ఎక్కువ చనువుగా వుంటూ, ఆమెను తన కారులో తరచూ తనతో తిప్పుకోవాలని ప్రయత్నించేవాడు అయితే ఆదర్శ తిన్నగా ఆ కారులో రామం ఇంటికే తీసుకు వచ్చేది. ముగ్గురూ కలసే కాలక్షేపం చేసేవారు ఈ స్నేహం, అజ్ఞాన్‌లోని ఆదర్శను పెళ్ళి చేసుకోవాలనే కోర్కె, ఇక అణగివుండలేక బయట పడేవరకూ సాఫీగానే సాగిపోయిందని చెప్పవచ్చు

ఈ పరిస్థితుల మధ్యకు 'మణి' చొచ్చుకు రావడం ఈ ప్రణయాల పర్యవసానం ఏమవుతుందో ? ననేమన ఊహాలన్నింటినీ తప్పతో వీలు పట్టించింది అసలు కథా సంవిధానాన్నే మార్చి వేసింది ఇలా 'మణి'ని మధ్యకు లాక్కురావడంలో—రామం కొంతవరకూ కారణం కాక పోలేదు వన అజ్ఞాన్ వుద్దేశ్యం మొదటిలో ఏమయిందీ తెలియదు కాని, తరవాత జరిగిన కథతో సమన్వయ పర్చుకుంటే తేలింది రామం 'మణి' ఆకర్షణవలలో చిక్కుకుంటే ఆదర్శ తనకు మిగిలి, తన ఆశలు ఫలిస్తాయనే నమ్మకం

ఆదర్శ, తనకు వచ్చిన సంబంధం గురించి రామంతో మాటల సందర్భంలో చెప్పినపుడు "చాలా సంతోషం! నీ కిష్టమైతే చేసుకో మంటాను" అని, నిష్కల్మషంగా, నిశ్చలంగా, మూడో పార్టీలా, మాట్లాడడంతో రామం, తనను పెళ్ళి చేసుకోవలెననే ఉద్దేశ్యంలో లేడని గ్రహించుకున్న తరువాతకూడ, ఆదర్శ రామంతో మామూలుగానే తిరగ గలుగుతూంటుండేది—చేసుకుంటే అతన్నే పెళ్ళి చేసుకుంటానంటుండేది

అలాగే, అజ్ఞాన్ తనను పెళ్ళి చేసుకునే కోర్కె తెలుపుతూ తన పెద్దలతో సంప్రతింపులు సాగించినపుడు ఆదర్శ, నిష్కర్షగా చెప్పేసింది తను అజ్ఞాన్‌ని పెళ్ళి చేసుకోడం ఎప్పటికీ జరగని దనీ, ఒకవేళ అతనుతనతో స్నేహసంబంధాలు పెంచుకుని కలసిమెలసి తిరడం అందుకే అయితే, అది విఫలమైనట్లుగా భావించుకుని అక్కడితో ఆగితేనే బాగుంటుందనీని అయినా, అజ్ఞాన్ మామూలుగానే వస్తూంటే తను కాదన దలచలేదు. 'అతను వస్తే నాకేం? నాలోపం లేకుండా చెప్పవలసినది చెప్పేశాను అనవసరంగా, వస్తూన్న ఒక వ్యక్తిని ఎందుకు కాదనాలి? స్నేహంగా వుండడానికి అభ్యంతరం ఉండనే వుండదు' అంచేత అజ్ఞాన్‌తో మామూలుగానే ఉండగలుతుంది (పైకిమట్టుకే అవొచ్చు)

రామం లలితకళాభిలాషీ, అభిమానీ, కావడంవల్ల మరి ఆవిడనాట్యానికీ, గానానికీ ముగ్ధుడై ఆకర్షింపబడ్డాడో యేమో? తొలిసారి ఆవిడనాట్య ప్రదర్శనం చూచినప్పటినుంచీ 'మణి'తో పరిచయం చేసుకోవాలనే కుతూహలం చూపడం, అజ్ఞాన్ తన ధనపు పలుకుబడి ద్వారా ఆవిణ్ణి ఆ మరునాడే పరిచయం చేయడం జరిగింద అయితే, రామం 'మణి'ని పెళ్ళి చేసుకోవాలని ఉన్నట్టు ఇప్పటివరకూ పైకి చెప్పేనట్టు లేకపోయినా, అందరూ అలా చెప్పుకునేందుకు తగినంత అవకాశం వుంది. ఇందువల్ల ఆతనిల్లో, ఆదర్శ మీద చూపే స్నేహ, ప్రేమలలో ఏవిధమైన మార్పూరా లేదు. అంతేకాక, ఆదర్శకూ తనకూగల స్నేహసంబంధాలను అవకాశంగా తీసుకుని 'అజ్ఞాన్' ఎన్ని దుష్ప్రచారాలు సాగిస్తూ వచ్చినా లెక్క చేయక, ఆదర్శతో మామూలుగానే కలసి మెలసి తిరుగుతూండేవాడు

ఆదర్శ తనను పెళ్ళి చేసుకోనని నిర్దిష్టంగా చెప్పినాకూడ అజ్ఞాన్, ఆదర్శను కలుసుకోడం మానలేదు ఆకోర్కె మార్చుకోనేలేదు. తనకేమీ తెలియదనీ, ఆదర్శను పెళ్ళి చేసుకునే వుద్దేశ్యమే తనకు లేదనీ, రామం చెప్పినా వినక రామం మీద అసూయ, కోపం, పెంచుకుంటూ అతనిమీద దుష్టచారం సాగిస్తూండేవాడు. తన ధనం చూసేవచ్చిందనీ, తనతో కలసి తిరగడం, తను చెప్పినట్టూ చేస్తూతను రామం మీదచేసే దుష్ప్రచారానికి ఏజంటుగా పని చేస్తూండడం, తన కోసమేననీ; తెలిసినాకూడ మణిని స్వీకరించే వుద్దేశ్యం లేదు పెళ్ళి విషయంలో మట్టుకు! మణి, రామంని వల్లో వేసికోగలిగితే తనకు ఆదర్శ దక్కుతుందనే ఆశ ఇంకా వదులేదు తన ఆశలు నెరవేర్చుకునేందుకు చేయరాని ఏ పనైనా సరే, చేయడానికి పూనుకున్నాడు అయితే, ఆదర్శను మామూలుగా కలుసుకోవడం, ఆవిడకూడా రామం దగ్గరకు వెళ్ళడం యథా ప్రకారం జరుగుతూనే వుంది

ఇక 'మణి' ఈవిడ జీవిత దర్శం ఇదివరకే చెప్పుకున్నాం అంతకన్న ధనికుడు అప్పటికి అమరక పోవడంచేత ప్రస్తుతానికి 'అజ్ఞాన్'నే ఆరాధిస్తూంది 'రామం'కు తన మీద గల ఆదరాభిమాలు తెలిసినా, అవేవీ ఆవిడలోని అతని మీదగల తృణీకార భావాన్ని మార్చలేకపోయాయి రామంతో మాట్లాడుతూ కలసి మెలసి తిరిగినా, అజ్ఞాన్ రామంమీద చేసే దుష్ప్రచారానికి పూర్తిగా సాయపడి, తనమీద అజ్ఞాన్‌కిగల అభిమాన విశ్వాసాలు వృద్ధిచేయించుకుని అతన్ని వలలో వేసుకోవాలనే ప్రయత్నిం

ఈ సందర్భంలో 'మణి'కీ ఆదర్శ'కీ మధ్య ఆంతరంగిక భావాలెలావుండేవో అనూహ్యం గాని, పైకిమట్టుకు చక్కని స్నేహితులుగానే వుండేవారు

ఇది పరిస్థితి —

ఇంత కన్నా మీకు చటుక్కున జ్ఞాపకం వచ్చే విషయం—నిరుటి ఈ రోజుల్లో ఊరంతా అట్టుడికిన ట్టుడికి పోతూంది, ప్రచారం తో ఎక్కడ చూసినా ఈ విషయమే మన అజ్ఞాన్ గారి, మణమ్మగారి సహాయంతోకూడిన ప్రచారం—అచ్చురూపంలోనూ గోడలమీద, రకరకాల పుకార్లతో, మా 'రామం' ఏమాత్రం హృదయ దౌర్బల్యం గలవాడైనా అయితే ఆఖరుకు ఆత్మహత్యైనా చేసుకుని లోకం విడిచి పెట్టవలసినంత దుష్ప్రచారం రామానికి తను విద్యలోనూ, మిగత అనేక విషయాలలోనూ, ఎంతో ధన, పలుకుబడుల సహాయం చేశాననీ; అటువంటి రామం తను ప్రేమిస్తున్న తనని ప్రేమిస్తున్న ఆదర్శను ఏవో మోసపు కబుర్లు చెప్పి తనకు కాకుండా చేస్తున్నాడనీ; తను రామానికిసహాయం చేసినందుకే కాకుండా, మానవుడైనందుకుతోటి మానవుడొకడు తన ప్రాణం, సర్వస్వం—ఏదేమైనా సరే—అర్పించడానికి సిద్ధపడిన ప్రియురాలి విషయంలో సహాయంచేసి తీరాలనీ, ఆదర్శకూడ, తన ప్రస్తుత భావాలేవైనా, ఒక స్నేహితుడు, తన కోసం ప్రాణమైనా సరే త్యాగంచేయ సిద్ధపడ్డ తన లాంటి వ్యక్తి కోసం తన ఆశయాలు మార్చుకుని ఆ మాత్రం త్యాగం చేసి తనను స్వీకరించడం స్త్రీ జాతికి ఉండవలసిన కనీసపు మానవ ధర్మమనీ చెప్పడానికికూడా విసుగెత్తేటంత ప్రబోధాలు

నిజానికి, మొదటిలో అందరూ వింతగా చెప్పుకుంటూ ఏమవుతుందోనని ఆత్రుతతో చూసేవారుగాని ఈ ఒకే రకపు అనంతమైన ప్రచారంతో విసుగెత్తి ఆ విషయమే తలపెట్టడం వదులుకున్నారంటే అంతవరకూ ఎందుకు? నాకరకు నేను విసుగెత్తి 'ఏమవుతుందీ ప్రణయాల పర్యవసానం' అని ఆలోచించనైనా ఆలోచించడంకూడ మానేశాను

అయితే, ఇలాంటివాటి ఫలితం విషాదాంతమే అని నాకు బాగా తెలుసు అయినా విసుగుతో 'ఏం ప్రేమలో యేమో!' అని వదిలేశాను—విషాదాంతం ఎలా జరుగుతుందో ? అనేది కాలం పరిష్కరించవలసిన సమస్యగా వదిలేసి అది ఇప్పుడు జరిగింది జరిగినట్టూ చెప్పేస్తున్నా మీకేమైనా విసుగూ, విన్నదే వినడంలో సామాన్యంగా కలిగే అశ్రద్ధా తత్సంబంధమైనవేవైనావుంటే ఇంతవరకే ఇక ముందు మాత్రం అతి చురుగ్గా సాగిపోతుంది కథ—ఇది మీరు కథంటారో ఏమంటారో మీ యిష్టమే లెండి ఏ మాత్రం పరాకుగా వున్నా తరువాత నన్నని, నాలోపంగా ఎంచితే అది మీ లోపమే అవుతుందని మాత్రం గ్రహించుకోగలిగితే సంతోషించడానికి నాకేమీ అభ్యంతరాలు, ఆటంకాలు లేవని చెప్పడానికి నాకు అభ్యంతరాలూ ఆటంకాలూ లేకుండా చేస్తే సంతోషిస్తా. రాను రాను 'అజ్ఞాన్' యొక్క ఊహ, "రామం ఉన్నంత వరకూ ఆదర్శ తనను ఎలాగూ ప్రేమించలేదు గదా? అతనే లేకుండా వుంటే, తన వుద్దేశ్యం తప్పక మార్చుకోవలసి వస్తుందిగదా? అప్పుడు నచ్చచెప్పుదా"మనేవఅకూ వృద్ధయింది

ఆదర్శ యింటిలో పని మనిషిని ప్రోత్సహించి (దానికదేమిటో ఏం తెలుసు! వుత్తనే, శ్రమలేకుండా, ఎప్పుడూ మూడనంత డబ్బు చేతికి వచ్చింది) ఓ చిన్న పొట్లాం చేతికిచ్చి, రేపు 'రామం' వచ్చినపుడు, కాఫీ యిచ్చేటపుడు— అది జాగ్రతగా, ఎవరికీ తెలియకుండా —అతని కిచ్చే కప్పులో వేసిమ్మని ఏర్పాటు చేశాడు తీసుకోవలసిన జాగ్రతలన్నీ చెప్పేడు.

మర్నాడు 'రామం' ఆదర్శలకు కాఫీ ఇచ్చేటపుడు జాగ్రతగానే, రామంకప్పులో ఆ పొట్లం కలిపి, తనే స్వయంగా, ఆకప్పే, 'రామం'కి ఇచ్చి వెళ్ళింది పనిమనిషి ఇంతవరకు మన 'అజ్ఞాన్' కోర్కె పూర్తిగా నెరవేరినట్లే గదా! కాని, ఫలితం? అనుకున్నట్లే జరిగితే ఎంతమంది ఎన్ని పనులుచేసిఉండేవారో?

'రామం' తనప్పుడే కాఫీ తీసుకుని రావడంచేత అంత కాఫీ తీసుకోలే నంటే తన కప్పు కొంచెంకాళీచేసి, రామం కప్పులోనుంచికొంత పోయించుకుంది, తన కప్పులో—ఆదర్శ. ఇద్దరూ తాగేశారు

అంతే—రెండు జవాల విషాదాంతం!

'అజ్ఞాన్' తను కావాలనుకున్న ఆదర్శ లేనే లేదు తనని కావలనే 'మణి' ఇనుప ఊచలతో ఎడం చేయబడ్డది.

'మణి'కి తనని కావాలనేవాడూ లేడు, తను కావాలనుకున్న వాడూ లేడు!

ములకు నిదర్శనముగా ఆ నగరం అనేకమంది ప్రేక్షకుల నాకర్షించుచున్నది.

గంగమ్మజాత్ర

జయపురమునందు సాలుకి రెండు సార్లు గంగమ్మజాత్ర జరుగును ప్రాతకోటలో జనానాయందు స్థలమున నొక చిన్నగదిలో నీ దేవత గలదు. అటనుండి ఉత్సవముతో దేవతను బయటకు తెచ్చి నగరవీధులం దూరేగింతురు ఊరేగింపు ప్రారంభించేముందు మహారాణిగారు దేవతను కడువిలువైన ఆభరణములతో నలంకరింతురు. రక్తవర్ణదుస్తులు ధరించిన పురుషులు దేవతవాహనమును మోయుచుందురు. ఈ ఉత్సవము చూచుటకు రాజ్యం నలుమూలలనుండు, కడు దూరమునుండి వేలకొలది ప్రజలు ఈ నగరమునకు వత్తురు. పల్లకిముందర చక్కగ నలంకరించబడిన ఏనుగులు, గుఱ్ఱములు, ఒంటెలు నడచును. ఉత్సవం చౌగనుచౌకువద్దకు వచ్చుసరికి మహారాజాగారు వారి సర్దారులు భక్తిపురస్సరముగ స్వాగత మొసగెదరు అటనుండి ఉత్సవం కోట ఆవరణలోనికి పోవును అటనుండి తిరిగి ప్రాతకోట జనానామందిరము లోనికి పోయి, ఆరు నెలలవరకు గంగమ్మదేవత మరుగున నుండును

జయపురకోటలో శిల్పనైపుణ్యము, మనోహరమగు మందిరములు, రాజహర్మ్యములు కోటలు పలుతావులనుండి ప్రయాణీకుల నాకర్షించును. జయపురగాథ, జయపుర సౌందర్యశోభా కవులకు, గాయకులకు కథావస్తువయినది.

తెలుగు మెఱుగులు

గ్రంథకర్త: వేటూరి ప్రభాకరశాస్త్రిగారు

తెలుగుదనము, తెలుగుసంప్రదాయాలు, తెలుగుభాష అవతరించిన విధము, తెలుగు తేటదనము, తెలుగు కవితా పారమ్యము, ప్రాచీన గ్రంథాల పలుకుబడికి మనవై చెల్లుబడి, విలక్షణమైన మన అరసున్న చరిత్ర, వింత వింత నిఘంటువులు, మన గ్రంథాలలోని గ్రంథులు, అవీ ఇవీ, ఇంకా తెలుగులో ఉన్న ఎన్నో మెఱుగులను చూపెట్టుచున్న వ్యాసముల సంపుటి. శాస్త్రిగారి పాతిక ముప్ఫయి సంవత్సరాల సాహిత్య కృషి ఇందులో మూర్తీభవించియున్నది. ఆంధ్రాభిమానముగల వారందరు అవశ్యము చదువవలసిన గ్రంథము. ప్రతులకు త్వరపడవలెను.

వెల ౨ రూ. తపాలాఖర్చులు 8 అణాలు.

ఆంధ్రగ్రంథమాల, పో. బా. 212, మద్రాసు